# డ్రెయిన్ల ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంపై దృష్టి

### నిల్వ నీటిని తొలగించి బ్లీచింగ్, డ్రెయిన్ల క్లీనింగ్‌కు చర్యలు



కాకినాడ సిటీ సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : నగరంలో వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్న డ్రెయిన్లు, గాదెరి కాలువలపై ఆక్రమణలను గుర్తించి తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుని ముంపు సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఇటీవల వర్షాలతో ముంపునకు గురైన 49వ డివిజన్‌లోని తులసి బృందావన్ కాలనీతో పాటు 25వ డివిజన్, పద్మనాభనగర్, దుమ్ములపేట, ఉప్పర కాలనీ, జనచైతన్యనగర్ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. నిల్వ నీటిని తొలగించడంతో పాటు డ్రెయిన్లను శుభ్రం చేయడం, బ్లీచింగ్ చేయడం వంటి పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న చెత్త, మట్టి, గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముంపు అనంతరం అంటువ్యాధులు, దోమల వ్యాప్తి జరగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నామని, తాగునీరు, వీధి దీపాల సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్విచారం, ఉద్యానవన శాఖ ఏడి శ్రీనివాసరావు, డీఈలు లక్ష్మీనారాయణ, ఫణీంద్ర, మాజీ కార్పొరేటర్ పాలికా ఉషారాణి ,జనసేననాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు

### మాదిగల సమస్యలపై విజ్ఞాప పత్రాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




గోకవరం సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : గోకవరం మండలం,గోకవరంలో నూతన వంతెన నిర్మితమవుతున్న బ్రిడ్జి మరియు రోడ్ విస్తరణ పనులలో భాగంగా గోకవరం ప్రధాన కూడలిలోని మాదిగ సంఘం , ఎమ్మార్పీఎస్, బాబూ జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద, రోడ్డు పనులలో కటింగ్ లో తొలగించబడుతున్న ఆరోపణలు, పై, సమస్యలు విన్నవించుటకు,జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారిని మర్యాదపూర్వకంగా కలిసి, కమ్యూనిటీ హాల్ స్థలం సేకరణ, నష్టపరిహారం మరియు పునరావాసం కల్పించడం కొరకు ఈ విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మెల్యే వారికి అందజేసిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సానుకూలంగా స్పందించి, మండలంలో వివిధ గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ ,మాదిగల ఆర్థిక అభివృద్ధి పై స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చీకట్ల వెంకటేష్, మోర్తా చిట్టిబాబు మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, చీకట్ల రాజు స్టూడియో బూత్ కన్వీనర్, బొట్టా రామకృష్ణ తంటి కొండ టీటీడీ డైరెక్టర్, గున్నూరు చంటి సీనియర్ నాయకులు, పెరవలి పండు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు , మోర్తా డానియల్ స్టూడెంట్ అధ్యక్షులు మరియు గ్రామ అధ్యక్షులు పలు సీనియర్ నాయకులు పాల్గొనారు.

# రాజమండ్రి సబ్ కలెక్టర్ గా శుభం నోఖ్వాల్



గోకవరం సెప్టంబర్ 30 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఐఏఎస్ ప్రొబేషనర్లకు పోస్టింగ్ కల్పించింది. ఇందులో భాగంగా 2023 బ్యాచ్ కు చెందిన శుభం నోఖ్వాల్ను రాజమండ్రి సబ్ కలెక్టర్గా నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. రాజమండ్రి డివిజన్ పరిధిలో రెవెన్యూ, పరిపాలనా అంశాలపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు.

# గోకవరం మండలంలో లాడ్జిలపై నిఘా?..

### లాడ్జిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలు

### ఆకస్మిక తనిఖీలకు ప్రత్యేక బృందం సిద్ధమవుతున్నట్లు సమాచారం




గోకవరం సెప్టెంబర్ 30జి ఎస్ బి వార్త : గోకవరం మండల పరిధిలోని కొన్ని లాడ్జిల్లో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కొన్ని లాడ్జిల నిర్వహణపై స్థానికుల నుంచి ఫిర్యాదులు, అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటిపై నిఘా పెట్టడంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లాడ్జిల నిర్వహణ, గదుల బుకింగ్, సందర్శకుల వివరాల నమోదు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న లాడ్జిలపై పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంగించిన నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# పెద్దపులి సంచారం- ప్రజల్లో భయం భయం..



గోకవరం సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరు ఏజెన్సీ ప్రాంతాల్లో.. దాదాపు 10 నెలలుగా పెద్దపులి సంచారం స్థానికులను కలవరపెడుతోంది. తాజాగా నెలకోట - రామదుర్గం మార్గంలోని పోలవరం ప్రాజెక్టు టన్నెల్ వద్ద పులి కదలికలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో పూడిపల్లి, గొందూరు, పోచమ్మ గండి, రామదుర్గం, నెలకోట, చిన్నారిగండి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అలాగే పశువులను షెడ్డులో ఉంచాలి అని అలాగే అడవి ప్రాంతంలోకి రాకుండా చూడాలని అధికారులు తెలిపారు

# జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా




గోకవరం సెప్టెంబర్ 30 జీఎస్బీ వార్త : ఈనెల 30వ తారీకు కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రివర్యులు సి డబ్ల్యు సి సభ్యులు ఎంఎం పల్లం రాజు గారి ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాదేపల్లి సత్యనారాయణ గారు సిటీ అధ్యక్షులు చెక్క నూకరాజు గారు జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొయ్యేటి సూరి ప్రకాష్ రావు గారు రాష్ట్ర పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మట్ట ప్రసాద్ గారు ఏపీ సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కొండ శ్రీను మిగతా కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని భారతదేశ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి కాకినాడ జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందించారు

# కుక్కల దాడిలో వ్యక్తి మృతి



గోకవరం సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : మండల కేంద్రమైన గోకవరంలోని సంజీవయ్య నగర్ లో వీధి కుక్కలువి చ ల విడిగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి నామములో వంట రిగా వెళ్లి మహిళల ను చిన్నారులపై దాడి చేస్తున్నాయి మంగళవారం రాత్రి ముగ్గురు వ్యక్తులపై కుక్కలు దాడి చేయడం జరిగింది వారిలోకి నాగేశ్వరావు అనే వ్యక్తి మృతి చే శీదీనట్లు స్థానికులు తెలిపారు కుక్కల దాడులను వాటి బై డదను తక్షణమే ఆ రి కట్టాలని ప్ర జులు విజ్ఞప్తి చేస్తున్నారు

# బాధితులకు పోయిన ఫోన్లు అందజేత

### కాకినాడ పోలీసుల ఘనత

### రూ.1.23 కోట్ల విలువైన 618 మొబైళ్లు రికవరీ చేసిన ఎస్పీ బిందు మాధవ్



కాకినాడ సిటీ సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతికతతో గుర్తించి తిరిగి బాధితులకు అందజేయడంలో కాకినాడ జిల్లా పోలీసులు మరోసారి ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. కేంద్ర ప్రభుత్వ 'సీఈఐఆర్' పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదుల ఆధారంగా రికవరీ చేసిన రూ. 1,23,60,000 విలువైన 618 సెల్‌ఫోన్లను బుధవారం జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ బాధితులకు స్వయంగా అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 13 విడతల్లో మొత్తం రూ. 8,92,27,000 విలువ చేసే 5,221 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి రికార్డు సృష్టించామని వెల్లడించారు. మొబైల్ ఫోన్లు చోరీకి గురైనా, పోయినా బాధితులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అప్రమత్తం కావాలని ఎస్పీ సూచించారు. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డుతో పాటు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించుకోవాలి. అపరిచితుల నుంచి సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయరాదు. కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.?సాంకేతిక ఆధారాలను వేగంగా విశ్లేషించి భారీ సంఖ్యలో ఫోన్లను రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా ఐటీ కోర్ పోలీసు బృందాన్ని ఎస్పీ బిందు మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం. కిశోర్ కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి రావు, ఐటీ కోర్ సిబ్బందితో పాటు వివిధ పోలీసు స్టేషన్ల కానిస్టేబుళు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఎస్సై, హెచ్‌సీలకు ఘనంగా వీడ్కోలు :

### కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సత్కారం

కాకినాడ సిటీ సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల సేవలు ఎనలేనివని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ కొనియాడారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన సామర్లకోట ఎస్సై ఎ. గరగారావు, ట్రాఫిక్-2 హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీనివాసరావులకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి, వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ.. శాఖలో ఎంతో నిబద్ధతతో పనిచేసిన వీరి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, డీఎస్పీ (ఏఆర్) వి.జి. శ్రీహరి రావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యమూర్తితో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సిండికేట్ దోపిడీకి అధికారుల వత్తాసు? :

### కిలో రూ.75కి చేరిన బియ్యం.. పట్టించుకోని పౌరసరఫరాల శాఖపై మండిపడ్డ పౌర సంక్షేమ సంఘం!



కాకినాడ సిటీ సెప్టెంబర్ 30 జి ఎస్ బి వార్త : పేద, మధ్యతరగతి ప్రజల కడుపు కొడుతూ మిల్లర్లు, దళారులు బహిరంగ దోపిడీకి తెగబడుతుంటే.. పౌరసరఫరాల శాఖ, నిఘా విభాగం అధికారులు చోద్యం చూస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాకినాడ మార్కెట్లో కిలో బియ్యం ఏకంగా రూ. 75కు చేరడం వెనుక దళారుల సిండికేట్, అధికారుల ఉదాసీనతే కారణమని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలకడం మానుకోకపోతే త్వరలోనే కిలో బియ్యం రూ. 90కి చేరినా ఆశ్చర్యం లేదని హెచ్చరించారు.

అక్రమ నిల్వలు.. కృత్రిమ కొరత: దళారుల రాజ్యానికి అడ్డుకట్ట ఏదీ? గోదాముల్లో టన్నుల కొద్దీ ధాన్యం, బియ్యం నిల్వలున్నా.. దళారులు, మిల్లర్లు కుమ్మక్కై మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ధరలు అమాంతం పెంచి సామాన్యుడిని నిలువునా దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యమేమిటని రమణరాజు ప్రశ్నించారు. దళారుల అక్రమ వ్యాపారానికి అధికారుల మౌనమే రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు.

సబ్సిడీ పేరిట 'ముద్ద అన్నం' మోసం! రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా కిలో రూ. 50, రూ. 52లకు సబ్సిడీ బియ్యం ఇస్తున్నామంటూ అధికారులు చేస్తున్న ప్రచారమంతా డొల్లేనని తేలిపోయింది. వండితే ముద్దగా మారి, తింటే అరగని నాసిరకం కొత్త "దాళ్వా బియ్యాన్ని" ప్రజల నెత్తిన రుద్దుతున్నారు. అధికారులు పర్యవేక్షణ పూర్తిగా గాలికొదిలేయడంతో, ఈ నాసిరకం బియ్యం తినలేక ప్రజలు గత్యంతరం లేక దళారులు నిర్ణయించిన అధిక ధరలకే బహిరంగ మార్కెట్లో బియ్యం కొంటూ అప్పులపాలవుతున్నారు.

జీవోలు కాగితాలకే పరిమితం.. రేషన్ డిపోల్లో నూకల దందా! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం రేషన్ బియ్యంలో నూకల శాతాన్ని 25% నుంచి 10%కి తగ్గించి, సార్టెక్స్ చేసిన మేలైన బియ్యాన్ని ఇవ్వాలి. అయితే అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని క్షేత్రస్థాయిలో నాసిరకం, పురుగుపట్టిన బియ్యాన్నే పేదలకు అంటగడుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతున్నా సంబంధిత తనిఖీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రమణరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులు నిద్రమత్తు వీడాలి.. తక్షణమే దాడులు చేయాలి! జిల్లాయంత్రాంగం,పౌరసరఫరాల శాఖ ఇకనైనా దళారీ అనుకూల వైఖరిని వీడి తక్షణమే రంగంలోకి దిగాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల అక్రమ నిల్వలపై తక్షణమే ఆకస్మిక తనిఖీలు (రైడ్స్) నిర్వహించాలి. ధరల నియంత్రణకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మిల్లర్లు, బ్లాక్ మార్కెట్ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. రైతు బజార్లతో పాటు రేషన్ డిపోల్లోనూ వాసన లేని, తినడానికి యోగ్యమైన సార్టెక్స్ పాత బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలి. అధికారులు ఇప్పటికైనా స్పందించి దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయకపోతే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని దూసర్లపూడి రమణరాజు స్పష్టం చేశారు.

# కాకినాడలో వైభవంగా 'అంగన్‌వాడీ ఉత్సవం

### టీచర్లు, ఆయాలకు ఘన సత్కారం




కాకినాడ సిటీ సెప్టెంబరు 30 జి ఎస్ బి వార్త : కాకినాడ నియోజకవర్గంలో 'అంగన్‌వాడీ ఉత్సవం' అత్యంత ఘనంగా జరిగింది. స్థానిక శాసనసభ్యులు శ్రీ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో, 28వ డివిజన్ పరిధిలోని నెల్లెప్పన్ సెంటర్ రాజాజీ స్ట్రీట్, సూర్యనారాయణపురం అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు, కాకినాడ మాజీ మేయర్ శ్రీమతి సుంకర పావని తిరుమల కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి సుంకర పావని మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ కేంద్రాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. పసిపిల్లల సమగ్ర వికాసంతో పాటు గర్భిణులు, బాలింతలకు సరైన పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో అంగన్‌వాడీ వ్యవస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. చిన్నారులను తల్లి ప్రేమతో, ఎంతో ఓపికతో లాలిస్తూ తీర్చిదిద్దుతున్న అంగన్‌వాడీ సిబ్బంది కృషి వెలకట్టలేనిదని ఆమె పేర్కొన్నారు. అనంతరం కేంద్రాలలో నిబద్ధతతో, నిరంతరం శ్రమిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను శ్రీమతి సుంకర పావని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ లో భారీగా ప్రజలు చేరిక



పెద్దాపురం, సెప్టెంబర్ 30, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణ పరిధిలోని పాత పెద్దాపురం ఒకటి, రెండు వార్డులకు చెంది పలువురు ప్రజలు వైసీపీ లో చేరారు. బుధవారం నియోజవర్గ వైసిపి ఇంచార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలు వైసీపీ పార్టీ లో చేరేందుకు ముందుకురాగా వారికి ఇంచార్జి దొరబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం పాత పెద్దాపురంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్నది వైసీపీ ప్రభుత్వం అయినందున పేదలందరి సమస్యలు తీరుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పెద్దాపురం పట్టణానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కమ్ముకున్న పొగమంచు...!

సామర్లకోట, సెప్టెంబర్ 30, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలో బుధవారం ఉదయం ఉన్నట్టుండి పట్టణాన్ని పొగమంచు కమ్ముకుంది. పగటిపూట ఎండల తీవ్రత అధికంగా నమోదవుతుండగా వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు ఏర్పడి ఉదయం 8 గంటల వరకూ పట్టణమంతా పొగమంచు కమ్మి ఉండటం తో ప్రజలు ఆశక్తిగా తిలకించారు. ఈ వాతావరణంతో అప్పుడే సీతాకాలం వచ్చిందా అనే అభిప్రాయాలు ప్రజల్లో కలుగుతున్నాయి. ప్రధానంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి, బస్టాండ్, పెద్దాపురం ఏ డి పి రోడ్డు తో పాటు పిఠాపురం రోడ్డు వెంబడి, గణేష్ కాలనీ, పంట పొలాలపై ఈ పొగ మంచు దట్టంగా కనిపించడంతో వాహనదారులు కొంత ఇబ్బందులకు గురయ్యారు. రహదారులు కనిపించక వాహనదారులు లైట్లు వెలిగించుకుని ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడింది.







# సినీ కబుర్లు

## ‘వారణాసి’తో తెలుగు బాక్సాఫీస్‌కు కొత్త బెంచ్‌మార్క్!




రాజమౌళి సినిమా రిలీజ్‌కు ఇంకా టైమ్ ఉన్నా ‘వారణాసి’ బిజినెస్ లెక్కలు మాత్రం ఇప్పటికే టాలీవుడ్‌లో పెద్ద టాపిక్‌గా మారుతున్నాయి. మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ రూ.270 కోట్లకు పైగా వెళ్లే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. కొన్ని ట్రేడ్ రిపోర్ట్స్ అయితే ఈ లెక్క ఇంకా పైకి వెళ్లొచ్చని చెబుతున్నాయి. దసరా తర్వాత ఏరియాల వారీ డీల్స్‌పై పూర్తి క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందట. తెలుగు రాష్ట్రాల ప్రీ రిలీజ్ బిజినెస్ దాదాపు రూ.224 కోట్ల వరకు వెళ్లింది. ‘పుష్ప 2’ విషయంలో ట్రేడ్ లెక్కలు రూ.213 నుంచి రూ.220 కోట్ల మధ్య ఉన్నాయి. ఇప్పుడు ‘వారణాసి’ రూ.270 కోట్ల మార్క్ అంటే మామూలు విషయం కాదు. టాలీవుడ్ మార్కెట్ వాల్యూ మరో 50 కోట్ల వరకు ఎక్కువ రేంజ్‌లోకి వెళ్లినట్టే. అదే జరిగితే తెలుగు మార్కెట్‌లో కొత్త బెంచ్‌మార్క్ పడినట్టే. అయితే బిజినెస్ లెక్కల కంటే ఆ సినిమాలు చివరకు ఎంత తెచ్చాయన్నది ఇంకా ఇంట్రెస్టింగ్. RRR తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ రన్‌లో సుమారు రూ.269.8 కోట్ల షేర్ సాధించింది. ‘పుష్ప 2’ కూడా సుమారు రూ.213 కోట్ల షేర్ వరకు వెళ్లింది. ఇప్పుడు ‘వారణాసి’ బిజినెస్‌నే రూ.270 కోట్లకు పైగా పెట్టుకుంటే, బయ్యర్లు సేఫ్ కావాలంటే ఇక్కడ ఇప్పటివరకు చూసిన రికార్డ్ షేర్‌ను కూడా దాటాల్సిన పరిస్థితి వస్తుంది. అందుకే ఈసారి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నడూ చూడని నెంబర్స్ రావొచ్చనే అంచనాలు మొదలయ్యాయి నా బయోపిక్ ఐడియా నాకే నచ్చలేదు మహేష్ బాబు మార్కెట్‌కు రాజమౌళి బ్రాండ్ కలవడం ఈ లెక్కలకు అసలు బలం. ‘===’ తర్వాత రాజమౌళి పేరు ఇండియా దాటి ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కూడా బలంగా వెళ్లింది. మహేష్‌కు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బేస్ గురించి చెప్పక్కర్లేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌కు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ లాంటి పేర్లు కూడా చేరడంతో ‘వారణాసి’ మొదటి నుంచే పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా నిలబడుతోంది. మరోవైపు భారీ రేట్లకు రైట్స్ తీసుకునే బయ్యర్లకు మొదటి వీకెండ్ ఓపెనింగ్స్ మాత్రమే సరిపోవు. రూ.270 కోట్లకు పైగా బిజినెస్ జరిగితే సినిమా లాంగ్ రన్‌లో కూడా అదే స్థాయి ఊపు చూపించాల్సి ఉంటుంది. టికెట్ రేట్లు, అదనపు షోలు, హాలిడే అడ్వాంటేజ్, రిపీట్ ఆడియన్స్.. అన్నీ కలిసి వస్తేనే ఆ రేంజ్ రికవరీ సాధ్యమవుతుంది. అందుకే ఈ బిజినెస్ నెంబర్ రికార్డ్‌తో పాటు పెద్ద టార్గెట్‌ను కూడా తీసుకొస్తోంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి పూర్తి స్థాయి ప్రమోషన్ కూడా మొదలుకాలేదు. రిలీజ్‌కు ఇంకా 6 నెలలు ఉ ఒడగానే తెలుగు రైట్స్ కోసం ఇంత పెద్ద లెక్కలు తిరుగుతున్నాయంటే, రిలీజ్ దగ్గరికి వచ్చేసరికి హైప్ ఇంకెక్కడికి వెళ్తుందన్నది చూడాలి.

## నా బయోపిక్ ఐడియా నాకే నచ్చలేదు!




హాలీవుడ్ తెరపై బాక్సింగ్ రింగ్‌లో చరిత్ర సృష్టించి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న లెజెండరీ నటుడు సిల్వెస్టర్ స్టాలిన్ . ఆయన కెరీర్ లో –రాకీ– ,–రాంబో– వంటి చిత్రాలు ఏ స్థాయి సంచలనాలు సృష్టించాయో? చెప్పాల్సిన లేదు. అయితే ఇటీవల ఆయన జీవితం ఆధారంగా బయోపిక్ తెరకెక్కించే సన్నాహాలు జరుగుతుండగా మొదట ఈ ప్రాజెక్ట్ ఆలోచన తనకు అంతగా నచ్చలేదని సిల్వెస్టర్ స్టాలిన్ స్వయంగా వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఓ ఇంటర్వ్యూలో పంచుకోవడం హాలీవుడ్ వర్గాల్లో చర్చనీ యాంశమైంది. ట్రెడిషనల్ ఇమేజ్ నుంచి బోల్డ్ పాత్రల వైపు అడుగులు వేసిన హీరోయిన్స్ తన జీవితంలోని ఒడిదుడుకులను, –రాకీ– సినిమా కోసం తాను పడిన కష్టాలను వెండితెరపై బయోపిక్‌గా తీయాలనే ఆలోచనను చిత్ర యూనిట్ తన ముందుకు తీసుకొచ్చినప్పుడు తాను వెంటనే అంగీకరించలేదని స్టాలిన్ తెలిపారు. ఒక వ్యక్తి సొంత జీవిత కథను తెరపై చూసుకోవడం అనేది అంత సులువైన విషయం కాదని, మొదట ఈ కాన్సెప్ట్ పట్ల తనకు కొద్దిగా సంకోచం, అయిష్టత ఉ ఒడేనని పేర్కొన్నారు. తన జీవితాన్ని ఒక సినిమాగా మలచడం వల్ల ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనే దానిపై ప్రారంభంలో సందేహాలు వ్యక్తం చేశారు. ఐటీ రైడ్స్ మధ్య ఆసుపత్రిపాలైన బాలీవుడ్ నిర్మాత! అయితే కాలక్రమేణా తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎదుర్కొన్న పోరాటాలు, విజయాలు ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తాయని భావించి ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వివరించారు. ముఖ్యంగా ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి పడిన కష్టాలు, తిరస్కరణలు ఎదుర్కొని గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన వైనాన్ని నేటి తరానికి చేరవేయడంలో ఈ బయోపిక్ మంచి వేదికవుతుందని అభిప్రాయపడ్డారు. తన నిజ జీవితంలోని ఎమోషన్స్, సంఘర్షణలు ప్రేక్షకులను కచ్చితంగా కదిలిస్తాయని ధీమా వ్యక్తం చేసారు. సిల్వెస్టర్ స్టాలిన్ కెరీర్ ప్రారంభం ఎంత కఠినంగా సాగిందో? తెలిసిందే. తన వద్ద ఉన్న స్క్రిప్ట్ –రాకీ–ని అమ్మడం కోసం ఆయన పడిన అష్టకష్టాలు, తన వద్ద ఉన్న కుక్కను కూడా అమ్ముకోవాల్సిన దయనీయ పరిస్థితి నుంచి హాలీవుడ్ బాక్సాఫీస్ రారాజుగా ఎదిగే వరకు ఆయన ప్రయాణం గొప్ప స్ఫూర్తిదాయక గాథ. ఇప్పుడు అదే కథను వెండితెరపై మరో కోణంలో ఆవిష్కరించే ప్రయత్నం జరుగుతుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ బయోపిక్‌కు సంబంధించి నటీనటులు, దర్శకుడి ఎంపిక ప్రక్రియ వేగంగా జరుగుతున్నట్లు సమాచారం. స్టాలిన్ యవ వయసులో పడిన కష్టాలు, శారీరక దారుఢ్యం, బాక్సింగ్ రింగ్‌లో పడే తపనను సరిగ్గా తెరపైకి తీసుకొచ్చేందుకు మేకర్స్ పకడ్బందీ ప్రణాళికలు రచిస్తున్నారు. స్వయంగా స్టాలిన్ కూడా ప్రాజెక్ట్‌కి సంబంధించిన కొన్ని కీలకమైన సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

## పాట పాడిన విలన్.. ‘అనకాపల్లి’ అదిరిపోయే ఫోక్ సౌండ్




విక్రమ్ సహిదేవ్ హీరోగా నటిస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా ‘అనకాపల్లి’ ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచింది. అక్టోబర్ 2న థియేటర్లలోకి రావడానికి రెడీ అవుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ లేటెస్ట్ గా ‘నవరంగరాల బుర్ర’ అంటూ సాగే లిరికల్ సాంగ్ ను వదిలారు. ఉత్తరాంధ్ర నేటివిటీకి దగ్గరగా సాగే ఈ పాట ఇప్పుడు యూట్యూబ్ లో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ పాటలో ఉన్న అసలైన సర్ ప్రైజ్ ఏంటంటే, నటుడు తారక్ పొన్నప్పనే స్వయంగా పాడటం. పుష్ప సినిమాలో ఊరమాస్ విలనిజంతో అందరినీ భయపెట్టిన ఈ కన్నడ నటుడు, ఇందులో పూర్తి డిఫరెంట్ లుక్ తో కనిపిస్తూ ఫోక్ బీట్ కు అనుగుణంగా తనలోని సింగింగ్ టాలెంట్ ను బయటపెట్టాడు. ఆయన స్వరం పాటలోని పల్లెటూరి మాస్ మూడ్ కు సరిగ్గా సెట్ అయింది. “అమ్మా అమ్మా.. ఆయన రాజమౌళి.. అలా నెట్టేస్తే ఎలా?” పాట మొదలయ్యే ముందే టేప్ రికార్డర్ ఆన్ కాకపోతే తన డప్పు తానే కొట్టుకుంటానంటూ మందు సీసా పట్టుకుని రంగంలోకి దిగే సీన్ తోనే ఈ ట్రాక్ మీటర్ ఏంటో అర్థమైపోతుంది. పక్కింటి చిన్నదాన్ని చూసి ఎగిరిపోయావంటూ సాగే లిరిక్స్ లో ఒక పక్కా లోకల్ పంచ్ ఉంది. తన తమ్ముడిని ఎవరో మోసం చేశారని, వాడి సంగతి తేలుస్తానంటూ సాగే లైన్స్ కథలోని పగ, ప్రతీకారాలను కూడా టచ్ చేస్తున్నాయి. వి. కిరణ్ కుమార కంపోజ్ చేసిన ఈ పాటకు తేజ గొర్లె లిరిక్స్ అందించారు. మట్టి వాసన వచ్చే పదాలతో పాటు, వినగానే వెంటనే ఎక్కేసేలా ఉన్న డప్పుల సౌండ్ ఈ సాంగ్ కు మెయిన్ హైలైట్ గా నిలిచింది. విజువల్స్ లో త్రినాథరావు నక్కిన, ఇంద్రజ షాక్ అవుతూ చూస్తున్న ఎక్స్ ప్రెషన్స్ సీన్ లోని డ్రామాను ఎలివేట్ చేశాయి. రెగ్యులర్ రొటీన్ డ్యూయెట్స్ లేదా క్లబ్ సాంగ్స్ కాకుండా, కథలో భాగంగా వచ్చే ఇలాంటి పక్కా నేటివిటీ పాటలు సినిమాకు చాలా ప్లస్ అవుతాయి. ఒక విలన్ పాత్రధారితో ఇలాంటి ఫోక్ నెంబర్ పాడించి ప్రమోషన్స్ కోసం వాడటం దర్శకుడు ఖగేష్ తమ్మినేని ఆలోచనకు నిదర్శనం. ఇది పాట మాత్రమే కాకుండా, సినిమాలో ఆ పాత్ర తాలూకు రూత్ లెస్ స్వభావాన్ని ముందే ఎస్టాబ్లిష్ చేస్తోంది. గాంధీ జయంతి కానుకగా వస్తున్న ఈ చిత్రం మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూషన్ తో రిలీజ్ అవుతుండటంతో మంచి హైప్ నెలకొంది. దసరా సీజన్ లో మాస్ ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించేందుకు ఈ ‘నవరంగరాల బుర్ర’ పాట ఒక పర్ఫెక్ట్ ప్రమోషనల్ స్టఫ్ లా మారింది. రా అండ్ రస్టిక్ కంటెంట్ తో వస్తున్న ‘అనకాపల్లి’ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రచ్చ లేపుతుందో చూడాలి.

## ఎన్నేళ్లో వేచిన కాంబో.. ఇంత చప్పగానా?

తెలుగు ప్రేక్షకులు ఎంతో కోరుకున్న కాంబినేషన్.. విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌లది. రచయితగా దగ్గుబాటి హీరోకు నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి మరపురాని సినిమాలు ఇచ్చిన త్రివిక్రమ్.. దర్శకుడితో వెంకీతో సినిమా తీస్తే చూడాలని ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు వీళ్లిద్దరి అభిమానులు. దశాబ్దం కిందటే వీరి కలయికలో సినిమాను అనౌన్స్ చేశారు కానీ.. ఎందుకో అది ముందుకు కదల్లేదు. తర్వాత ఇదిగో అదిగో అనుకుంటూనే ఏళ్లు గడిచిపోయాయి. ూశ్రీంశీ =ఘుస – ఇట్స్ ఫ్యామిలీ టైమ్.. ఆకట్టుకుంటున్న హెబ్బా సెప్టెంబర్ వైబ్స్! ఎట్టకేలకు ఈ ఏడాది వీరి కలయికలో సినిమా మొదలైంది. ‘ఆదర్శ కుటుంబం’ అనే ఆకర్షణీయ టైటిల్ పెట్టి సినిమాను సెట్స్ మీదికి తీసుకెళ్లాడు త్రివిక్రమ్. ఐతే ఎన్నో ఏళ్లు ఎదురు చూసిన సినిమా ఒక రేంజిలో ఉంటుందని.. ప్రోమోలు అదిరిపోతాయని.. రిలీజ్ టైంకి దీని హైప్ కూడా వేరే లెవెల్‌కు చేరుతుందని ఆశించారు అభిమానులు. కానీ ఇప్పటికైతే అంచనాలకు చాలా దూరంలోనే ఉంది ‘ఆదర్శ కుటుంబం’. ఈ సినిమా నుంచి ఇంతకుముందు రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రో వీడియోలు కానీ.. టీజర్ కానీ అనుకున్నంత కిక్కు ఇవ్వలేకపోయాయి. త్రివిక్రమ్ మార్కు వాటిలో మిస్సయిందనే ఫీలింగ్ కలిగింది. కథ పరంగా కూడా ఏమంత ఎగ్జైట్మెంట్ కనిపించలేదు. ఎన్నోసార్లు చూసిన స్టోరీనే ఇటు అటు తిప్పి తీశాడా అనిపించేలా ఉన్నాయి ప్రోమోలు. త్రివిక్రమ్ కంటే అనిల్ రావిపూడినే వెంకీతో చేసిన సినిమాలకు ఎక్కువ హైప్ క్రియేట్ చేయగలిగాడనే ఫీలింగ్ కలిగింది. ‘ఆదర్శ కుటుంబం’ రిలీజ్‌కు అటు ఇంకో 12 రోజులే సమయం ఉంది. ఇప్పటివరకైతే సినిమాకు ఆశించిన హైప్ లేదు. ఈ స్థాయి సినిమాకు ప్రమోషన్ల పరంగా ఇప్పటికే హడావుడి కనిపించాలి. ప్రేక్షకులు ఆ సినిమా గురించి చర్చించుకునేలా.. దాని కోసం ఉత్కంఠగా ఎదురు చూసేలా చేయాలి. కానీ ‘ఆదర్శ కుటుంబం’ టీం ప్రమోషన్ల గురించే పట్టించుకుంటున్నట్లుగా కనిపించడం లేదు. నాని సినిమా ‘ది ప్యారడైజ్’ ఫలితం ఎలా అయినా ఉండనీ.. దీనికి వచ్చిన ప్రి రిలీజ్ హైప్ అంతా ఇంతా కాదు. కానీ క్రేజీ కాంబోలో తెరకెక్కిన ‘ఆదర్శ కుటుంబం’ అందులో పావువంతు హైప్ కూడా క్రియేట్ చేయలేదన్నది వాస్తవం. కాకపోతే ఇది ఫ్యామిలీ సినిమా కాబట్టి కంటెంట్ బాగుంటే ఆటోమేటిగ్గా పుంజుకుంటుందని, సినిమాకు లాంగ్ రన్ ఉంటుందని టీం భావిస్తుండొచ్చు. మరి ఏం జరుగుతుందో చూద్దాం.




## మిజ్వాన్ స్టేజ్‌పై గ్లామర్ షో.. అలియా--విక్కీ లుక్స్ హాట్ టాపిక్



బాలీవుడ్ క్యూట్ క్వీన్ అలియా భట్ తాజాగా పంచుకున్న ట్రెడిషనల్ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. మిజ్వాన్ వెల్ఫేర్ సొసైటీ 15 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ముంబైలో జరిగిన గ్రాండ్ ఫ్యాషన్ షోలో అలియా భట్, విక్కీ కౌశల్ కలిసి సందడి చేశారు. స్థానిక చేనేత కళాకారులకు అండగా నిలుస్తున్న ఈ గొప్ప వేడుకలో అలియా ధరించిన ఐవరీ చీకన్ కారి ఔట్‌ఫిట్, విక్కీ రాయల్ బంద్ గలా లుక్ నెటిజన్లను అవాక్కయ్యేలా చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఫెడరేషన్ అధ్యక్షుడిపై జానీ మాస్టర్ వర్గం ప్రతిదాడి! మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన ఐవరీ చీకన్ కారి ఔట్‌ఫిట్: ఈ ప్రత్యేక ఫ్యాషన్ షో కోసం అలియా ప్రసిద్ధ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన కస్టమ్ ఐవరీ చీకన్ కారి చీర–శైలి ఎన్‌సెంబుల్‌ను ఎంచుకుంది. ఇక క్లిష్టమైన ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ, మెరిసే ఎంబెల్లిష్మెంట్స్‌తో కూడిన స్కల్ప్టెడ్ గౌన్–సారీకి మ్యాచింగ్‌గా క్రాప్డ్ బ్రాలెట్ ధరించింది. తలపై చీర కొంగును కప్పుకుని రాయల్ ప్రిన్సెస్ లా కనిపిస్తూ అందరి చూపును తనవైపు తిప్పుకుంది. స్టేట్‌మెంట్ జ్యువెలరీ అండ్ విక్కీ కౌశల్ రాయల్ లుక్: ఈ ట్రెడిషనల్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చేలా అలియా హెవీ పెర్ల్ అండ్ గోల్డ్ చోకర్ నెక్లెస్, మ్యాచింగ్ డ్రాప్ ఇయర్ రింగ్స్, నుదుట మాంగ్ తిక్క ధరించి అచ్చం దేవకన్యలా మెరిసిపోయింది. ఇక ఆమె పక్కన విక్కీ కౌశల్ రిచ్ నేవీ బ్లూ వెల్వెట్ రాయల్ బంద్ గలా ధరించి రాజసంగా కనిపిస్తూ ఇద్దరి జోడీ ప్రేక్షకులను కట్టిపడేసింది. ‘రాజీ’ సినిమా తర్వాత వీరిద్దరూ మరోసారి కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. అలియా ‘జిగ్రా’, ‘ఆల్ఫా’ సినిమాల జోరు : కెరీర్ పరంగా అలియా భట్ వరుస క్రేజీ ప్రాజెక్టులతో దూసుకెళ్తోంది. ఇక యాక్షన్–థ్రిల్లర్ ‘జిగ్రా’,<sup></sup>=ఖీ స్పై యూనివర్స్ నుంచి వచ్చిన ‘ఆల్ఫా’ చిత్రాలతో అలియా బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటింది. మరోవైపు విక్కీ కౌశల్ ‘బ్యాడ్ న్యూజ్’, చారిత్రాత్మక బయోపిక్ ‘ఛావా’ చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందుకున్నాడు. ‘లవ్ అండ్ వార్’ కోసం ఆసక్తిగా ఎదురుచూపులు: దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తీస్తున్న ‘లవ్ – వార్’ చిత్రంలో అలియా భట్, విక్కీ కౌశల్ మరోసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇక సాంప్రదాయ కళను గౌరవిస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో తమదైన ముద్ర వేస్తున్న అలియా–విక్కీ జంట, రాబోయే రోజుల్లో వెండితెరపై కూడా ప్రేక్షకులను ఇలాగే అలరించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## శివాజీపై కృష్ణుడు కౌంటర్.. “ఆ దమ్ము ఉందా?”



బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 హౌస్ నుండి రెండవ వారంలోనే ఎలిమినేట్ అయిన ప్రముఖ నటుడు కృష్ణుడు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా బిగ్ బాస్ బజ్ ఇంటర్వ్యూలో హోస్ట్ శివాజీ తన ఆట తీరును విమర్శించిన తీరుపై కృష్ణుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “శివాజీ నన్ను కాబట్టి అన్ని మాటలు అన్నాడు.. ఏ స్టార్ హీరోనైనా అలా అనగలడా?” అంటూ ఆయన చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆటలో ఫెయిల్ కావడానికి కారణం అదే : బిగ్ బాస్ హౌస్ నుండి బయటకు వచ్చిన తర్వాత తన ఎలిమినేషన్‌పై కృష్ణుడు చాలా స్పష్టంగా మాట్లాడారు. తాను టాస్క్‌లలో సరిగ్గా ఆడలేకపోయానని, అందుకే ఎలిమినేట్ కావడానికి తానే అర్హుడినని నిజాయితీగా ఒప్పుకున్నారు. అయితే హౌస్‌లోకి వెళ్లిన తర్వాత ఆరోగ్యం పూర్తిగా సహకరించలేదని, ముఖ్యంగా షుగర్ మరియు స్వీట్లు పూర్తిగా మానేయడం వల్ల తీవ్రమైన నీరసం ఆవహించి సరిగ్గా గేమ్ ఆడలేకపోయానని తన బాధను పంచుకున్నారు. ఫెడరేషన్ అధ్యక్షుడిపై జానీ మాస్టర్ వర్గం ప్రతిదాడి! బిగ్ బాస్ బజ్ ఇంటర్వ్యూలో శివాజీ తనను ఉద్దేశించి చేసిన విమర్శలపై కృష్ణుడు మండిపడ్డారు. ఎవరి జీవితంలోనైనా సక్సెస్, ఫెయిల్యూర్స్ వస్తుంటాయని, అంతమాత్రాన తనను ఫెయిలయ్యాయని విమర్శించడం కరెక్ట్ కాదని అన్నారు. శివాజీ కెరీర్‌లో కూడా ఎన్నోసార్లు ఫ్లాప్స్ వచ్చాయని గుర్తుచేశారు. ఇక తాను మంచితనంతోనే ఎలాంటి బదులు ఇవ్వలేదని, కానీ తనను అన్నీ మాటలు అన్నప్పుడు ప్రేక్షకులు కూడా గమనించారని కృష్ణుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేక్షకుల మద్దతుపై స్పందన: శివాజీ అలా విమర్శిస్తున్నప్పుడు తాను సైలెంట్‌గా ఉండటం చూసి బయట జనం చాలా మంది తనను ప్రశ్నించారని కృష్ణుడు తెలిపారు. “సార్ ఆయన అలా అంటుంటే మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు?” అని తనను చాలామంది అడిగారని చెప్పారు. నేను ఎంతో హుందాగా ఆయన అన్న మాటలను స్పోర్టివ్ గా తీసుకుంటాను. ఐన ప్రజలందరికీ అసలు ఏం జరుగుతుందో క్లారిటీగా తెలుసని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని, తనకు కూడా సరైన విజయం వస్తుందనే నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక బిగ్‌బాస్ హౌస్ అనుభవాలు, బయట జరిగిన విమర్శలపై కృష్ణుడు ఎంతో ఓపెన్‌గా తన మనసులోని మాటలను బయటపెట్టారు. ఒక సీనియర్ నటుడిగా తాను ఎదుర్కొన్న ఇబ్బందులను, సహచర నటుడి వ్యాఖ్యలపై తన అసంతృప్తిని ఆయన నిర్మొహమాటంగా వెల్లడించడం ప్రస్తుతం టెలివిజన్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

GODAVARI BHAVISHATH

VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

# INDIA Bloc Finalises SIR Protest Plan, Backs Ballot Paper Voting




New Delhi: INDIA bloc on Wednesday finalised a joint action plan over the SIR row, including holding rallies and 'save democracy marches', with Congress president Mallikarjun Kharge asserting that all parties agreed that elections should be held through ballot papers instead of EVMs. The opposition grouping made the assertion after a three-and-a-half hour meeting of its leaders, including Kharge, former party chiefs Sonia Gandhi and Rahul Gandhi, TMC chief Mamata Banerjee, Jammu and Kashmir Chief Minister Omar Abdullah, RJD's Tejashwi Yadav and NCP(SP) MP Supriya Sule.

At a joint briefing by INDIA bloc leaders after their meeting, Kharge said the leaders have decided on a joint action plan. Kharge said the parties have decided that involving young people and NGOs, "save democracy" marches will be taken out from October 2-8 and demonstrations will be held before the district magistrate's office. On October 6, all opposition MPs will march to the Election Commission, he said.

The Leaders of Opposition will seek appointment from the President of India and will make a representation in the second week of October against "the vote chori government", he said. "We will hold a five big rallies and a date and place of which would be decided. We will tell people how the government is snatching the right of the people to elect their government for running the country," he said.

"Now everyone is realising that what Rahul ji was saying is correct and it is attracting attention. First Prime Minister Narendra Modi did 'notebandi' now doing 'votebandi', taking away people's rights," kharge said. INDIA bloc leaders appeal to the Supreme Court that it should expedite the cases of SIR and electoral malpractices, Kharge said. Asked about reverting to ballots instead of EVMs, Kharge said everyone 100 per cent agreed on it that all elections should be on ballot and that the laws framed by this "chori government" in power should be annulled.

He said some leaders participated in the meeting online like Shiv Sena (UBT)chief Uddhav Thackeray and Jharkhand Chief Minister and JMM chief Hemant Soren. "With unanimity, everyone vowed to fight together," he said. Kharge charged that the real "puppeteers" of the Election Commission are Modi and Home Minister Amit Shah. "The pawns are just a front, the PM, HM are behind the vote chori and thus they are winning polls," Kharge alleged, adding that they are "harassing" those fighting for democracy. Rahul Gandhi said all parties are of the opinion that the democratic structure of India has been attacked by Prime Minister Modi, Home Minister Shah and CEC Gyanesh Kumar. "We are not going to take it lying down, we will ensure that those who have destroyed Indian democracy are punished," he said. Rahul Gandhi said Opposition has been quite successful in conveying to people that the PM and the HM have destroyed democracy and elections are stolen. "I mentioned to all opposition leaders that they are the collective defenders of the Constitution and in the next few months we will make serious changes in the country," the Leader of Opposition in the Lok Sabha said. In her remarks, Banerjee said the whole issue was a "scandalous matter". "Gyanesh Kumar is a 'chor', daaku'... he must resign immediately. Let us save democracy. Voting is our constitutional right," the former West Bengal chief minister said. "Our forceful demand is that if Gyanesh Kumar is not removed, this (agitation will go from 'mitti to aasmaan' (every corner)," Banerjee said. The parties that attended the meeting were the Congress, Samajwadi Party, All India Trinamool Congress, NCP(SP), Shiv Sena (UBT), Rashtriya Janata Dal, CPI(M), CPI, Jammu and Kashmir National Conference, Jammu and Kashmir Peoples Democratic Party, Jharkhand Mukti Morcha, CPI-ML, IUML, Kerala Congress (M), Marumalarchi Dravida Munnetra Kazhagam, Viduthalai Chiruthaigal Katchi, RevolutionarySocialist Party, Kerala Congress (Jacob) and All India Forward Bloc. Independent Rajya Sabha MP Kapil Sibal also attended the meeting. The meeting comes days after The Indian Express reported that Election Commissioners Sukhbir Singh Sandhu and Vivek Joshi objected on record at least 14 times over the past 10 months to decisions and orders on the SIR (Special Intensive Revision) that they said were issued without their knowledge or recommendation. Under fire over the red flags raised by two of its commissioners over the SIR process, the EC has asserted that differing views and observations are a normal part of deliberations in any institution and all its orders carry full legal sanction and follow established statutory procedures.

## Neeru Dhanda, Kynan Chenai Clinch Gold In Trap Mixed Team Shooting



Nagoya: The Indian pair of Neeru Dhanda and Kynan Chenai clinched the gold medal in the trap mixed team event at the Asian Games on Wednesday, also smashing the continental record.The Indian team shot a score of 34 in the final after qualifying in the fourth position. Qatar's Mohammed Al-Rumaihi and Ray Bassil took the silver with a score of 32. The previous Asian record of 30, which was in Qatar's name, was set only this year in January.

China's Qi Ying and Sun Yunong ended with bronze after firing a score of 23. The medal marks a remarkable end to the Asian Games campaign of the 26-year-old Neeru, who became India's first woman shooter to claim an individual trap medal at the showpiece with her gold with an Asian record on Tuesday. This victory marks India's first gold in the trap mixed team event at the Asian Games, also the nation's ninth gold medal of the tournament, and the 56th overall at the 2026 Games, with nine gold, 21 silver, and 26 bronze medals. The shooting contingent's tally rose to 15 medals, including three gold, eight silver, and four bronze medals.

## Nine Injured in Massive Blast, Fire at MRPL in Mangaluru



Mangaluru: About nine persons were injured after a major blast followed by a fire at the CHT (Hydro Sulphur Treatment) unit of MRPL on Wednesday. The fire has since been brought under control, officials said. The incident occurred around 12.20 pm at the unit situated about 15 km from Mangaluru. The emergency team of MRPL immediately rushed to the spot. City Police Commissioner Sudheer Kumar Reddy said that one of the injured, Rajesh Baptist, who was working at the plant, sustained burn injuries covering around 35 per cent of his body and was shifted to Srinivasa Hospital for treatment. He is undergoing treatment in the ICU and is out of danger, according to doctors.

Officials said that others who were in an adjacent place sustained minor injuries and were given treatment and medical check-ups. Dakshina Kannada district Deputy Commissioner HV Darshan, Zilla Panchayat CEO Narwade Vinayak Karbhari and City Police Commissioner Sudheer Kumar Reddy are present at the site and are overseeing the situation. Officials said there was no major cause for concern and that necessary safety measures were being taken.

The sound of the blast was heard several kilometres away in Angaragundi, Baikampady industrial area and Kulai. Residents of Kavoor and parts of Mangaluru city also reported hearing the loud sound. The impact of the blast was felt in nearby areas, with the Jokatte Gram Panchayat building and several houses reportedly shaking. Residents said doors and windows were damaged in some houses and also the Jokatte Gram Panchayat library. Fire engines from the New Mangalore Port Authority, Kadri and Pandeshwar were summoned to the site. MRPL DPS School has reportedly declared a holiday following the incident. Details of the cause of the blast and the extent of damage were awaited.

# Eiffel Tower Chief to Step Down After Female Staff Exclusion

Paris: The head of the company that runs the Eiffel Tower will step down at the end of the year after female staff at the landmark building in Paris were excluded during a visit by a Hindu religious group. Patrick Branco Ruivo, director general of the Société d'Exploitation de la tour Eiffel (SETE), will leave his post after an investigation conducted by an independent firm uncovered a series of operational failures in relation to the visit on Sept. 5. The failures resulted "in female staff being excluded from the visit that day, an unacceptable situation," a SETE statement on Tuesday said. Ruivo was appointed at the end of 2018. The Eiffel Tower , which attracts 7 million visitors a year, was closed on Sept. 7 due to a staff strike in protest over what a union official described as "unacceptable" management instructions.



Anger grew among staff of the 330-meter (1,083-foot) iconic landmark after management told employees that female workers should not be in contact with the delegation from Bochasanwasi Shri Akshar Purushottam Swaminarayan Sanstha. The group, known as BAPS, is a worldwide religious and civic organization within the Swaminarayan sect, a branch of Hinduism. It had been holding celebrations to mark the inauguration of a traditional Hindu stone temple in Paris.The group did not immediately respond to requests for comment on Tuesday's announcement. At the time of the incident, BAPS said in a statement to The Associated Press: "This coordination was undertaken purely as a matter of operational courtesy and logistics to ensure a smooth visit for a large group without inconveniencing the Tower's employees or the public. It was never, at any point, intended as a request rooted in gender."

Ariel Weil, chair of SETE, said on Tuesday he has requested measures and training programs promoting gender equality to be implemented. It was not the first time the 137-year-old tower has been closed by industrial action. It was shut for six days in February 2024 because of striking employees demanding better maintenance of the historic landmark, and higher wages.

## Asian Games: Indian Men And Women Enter Squash Semis, Assured of Medal



Nagoya: Indian men's and women's team eased into the semi-finals of the Asian Games with convincing wins over Kuwait and Singapore respectively, assuring themselves of a medal here on Wednesday. The Indian men, top seed and defending champions, collected a 2-0 win over Kuwait in the quarterfinals. Among the two singles, Veer Chotrani had to dig deep against Bader Almogghrebi before prevailing 12-10, 8-11, 11-0, 11-5 in a 34-minute contest. Abhay Singh, India's highest ranked players and silver medallist in the singles competition, sealed the tie 11-3, 11-4, 11-8 win over Ammar Altamimi. In the women's singles, the Anahat Singh-led team tamed Singapore 2-0 in its quarterfinal. Starting the proceedings, Tanvi Khanna produced a gritty show, eking out a 11-6 4-11 15-13 11-1 win over Au Yeong Wai Iynn in a thrilling 32-minute opening singles match. In the second singles, 18-year-old Anahat, who won a silver in the individual event, then thrashed Au Yeong Wai Yhann 11-7 11-3 11-4 in just 22 minutes to complete the victory. Veteran Joshna Chinappa, who also won a bronze in the mixed doubles event, didn't need to take the court. The semifinal is scheduled for Thursday. India had blanked Iran 3-0 in its last group-stage match on Tuesday after defeating both China and Japan in their first two matches of Pool C.

